యాదాద్రి సేవలో ఎమ్మెల్సీ శేరి దంపతులు

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామిని బుధవారం దర్శించుకున్నారు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సుభాష్ రెడ్డి, లక్ష్మీ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంటపంలో ఆశీర్వాదాలు అందజేశారు.

బగలాముఖి శక్తిపీఠంలో వంటేరు పూజలు

పూర్ణాహుతిలో పాల్గొన్న ఒంటేరు ప్రతాప్‌రెడ్డి దంపతులు

శివ్వంపేట, జనవరి 29: బగలాముఖి శక్తిపీఠంలో బుధవారం అమావాస్య సందర్భంగా శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శక్తిపీఠం స్థల దాత పబ్బ రమేశ్‌గుప్తా దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దంపతులు, సినీ ప్రొడ్యూసర్ సాయి కొర్రపాటి అమ్మవారిని దర్శించుకున్నారు. పద్మావెంకటేశ్, సుదర్శన్‌గౌడ్, పోచాగౌడ్, కొండల్ పాల్గొన్నారు.

రేపటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నిజాంపేట, జనవరి 29: కల్వకుంట వేంకటేశ్వస్వామి ఆలయంలో రేపటి నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి రంగులు అద్ది ముస్తాబు చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన భూనీళాసమేత శ్రీనివాస కల్యాణం అనంతరం రథోత్సవ ఉంటుందని పంచాంగం వెంకట రమణ పంతులు తెలిపారు.

రేపు త్రిదండి చినజీయర్ స్వామి రాక

రామాయంపేట, జనవరి 29: రామాయంపేట వేంకటేశ్వర పుష్కర వార్షికోత్సవాలకు త్రిదండి చినజీయర్ స్వామి రానున్నారని ఆలయ ప్రధాన ఆచార్యుడు శిరీష బట్టర్ తెలిపారు. బుధవారం స్వామి సన్నిధిలో నల్లందిహాల్ వెంకట రమణాచార్యులతో కలిసి మాట్లాడుతూ పట్టణంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలకు త్రిదండి చినజీయర్ స్వామి వస్తున్నారని, పట్టణవాసులు, పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

నేడు చేగుంటకు చినజీయర్ స్వామి

చేగుంట, జనవరి 29: చేగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి త్రిదండి చినజీయర్ స్వామి గురువారం రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రేపు పోచమ్మ ఆలయం ప్రారంభం

పెద్దశంకరంపేట, జనవరి 29: పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న పోచమ్మ ప్రాణప్రతిష్ఠ, ఆలయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 30న వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో గణపతి పూజ, పుణ్యాహవచనం, వరుణపూజ, అఖండ దీపారాధన, నవగ్రహ పూజ, 31న యంత్ర ప్రతిష్ఠాపన, అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన జరుగుతుందని పేర్కొన్నారు.

శేరిపల్లి ఉపాధ్యాయుడికి ఢిల్లీ స్థాయిలో ప్రశంస

చేగుంట,జనవరి29 : జాతీయ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ శిక్షణలో మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి జడ్పీహెచ్‌ఎస్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు తిరుపతి ఎంపికయ్యారు. న్యూఢిల్లీలో సీసీఆర్‌టీలో జరిగిన జాతీయ విద్యా విధానం 2020పై శిక్షణలో థియేటర్స్ ఉపయోగించే విద్యపై వివరించిన తిరుపతికి సీసీఆర్‌టీ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు.

కిక్ బాక్సింగ్‌లో భవజ్ఞకు బంగారు పతకం

బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న భవజ్ఞ

చిలిపిచెడ్, జనవరి 29: విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించడంతో శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని జగ్గంపేట నవ భారతి పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్ గౌడ్ అన్నారు. భవజ్ఞ నాలుగవ తరగతి చదువుతున్నది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించిన ఓపెన్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. అండర్ 12 స్పారింగ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించింది.

కంటి వైద్య శిబిరం విజయవంతం

పెద్దశంకరంపేట, జనవరి 29: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండలంలోని కోళ్లపల్లి టోల్‌ప్లాజా వద్ద నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఈ రెహమాన్, ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ శంకర్, మేనేజర్ ఖాజా మొయినొద్దీన్, బాలరాజు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

నర్సాపూర్: మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- మీరు అనుభవిస్తున్న పదవులు బీఆర్ఎస్ భిక్ష
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి
- ఎమ్మెల్యేపై తప్పుడు కూతలు కూస్తే సహించేది లేదు
- శివ్వంపేట మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా

నర్సాపూర్, జనవరి 29: కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, తాము ప్రతి దాడికి దిగితే తట్టుకునే శక్తి వారికి లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ హెచ్చరించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షుడు చేసిన అనుచిత వ్యాఖ్యలు, నిరాధారణ ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు 60 లక్షల మెంబర్ షిప్, నియోజకవర్గ వ్యాప్తంగా 65 వేల మంది మెంబర్‌షిప్ ఉన్నదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మెసలుకోవాలని హెచ్చరించారు. పార్టీ మారిందని ఎమ్మెల్యేను విమర్శించే ముందు రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారాడో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. నేడు మీరు పదవుల్లో ఉన్నారంటే బీఆర్ఎస్ సాధించిన తెలంగాణ మూలంగానే అన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తుచేశారు. సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగారావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, నాయకులు రాజేందర్, రామాగౌడ్, షేక్ హుస్సేన్, సుధాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, రాంచందర్ పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, జనవరి 29: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు కూతలు కూస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చడం చేతగాని కాంగ్రెస్ నాయకులు, అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘిస్తూ, మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా ఆమె గౌరవానికి భంగం కలిగిస్తున్నారన్నారు. పథకాలు అమలు చేయడంలో చేతగాని కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తూ పబ్బంగడుపుకొంటున్నారన్నారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేశ్, ఒర్రె శ్రీనివాస్ యాదవ్, రమేశ్‌గుప్తా, వజ్జ లక్ష్మణ్, కమలయ్యగారి అర్జున్, కొత్తపేట శ్రీనివాస్‌గౌడ్, ముద్దగల్ల రాజు, వజ్జ హరి తదితరులు ఉన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలని

ఉపాధి సిబ్బంది నిరసన

తూప్రాన్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న సిబ్బంది

శివ్వంపేట, జనవరి 29: పెండింగ్ వేతనాలు చెల్లించాలని మండల ఉపాధి హామీ ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మూడు నెలలుగా జీతాలు రాక పూట గడవని పరిస్థితి ఉన్నదని ఏపీవో అనిల్‌కుమార్ వాపోయారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, జనవరి 29: పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఈజీయస్ ఉద్యోగులు డిమాండ్ చేస్తూ, ఏపీవో రాజ్‌కుమార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్, జనవరి 29: ఉపాధి హామీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలని తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రికి బుధవారం వినతి పత్రం అందజేశారు. మూడు నెలలుగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.

సికింద్లాపూర్ చేరుకున్న పాదయాత్ర

సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో నాయకులు

శివ్వంపేట, జనవరి 29: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని మేదపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు కేసీఆర్‌ను కలిసేందుకు పాదయాత్రగా బయలుదేరారు. బుధవారం వీరు శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల ఆంజనేయస్వామి, సికింద్లాపూర్‌లోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో బస్వరాజ్, ప్రశాంత్, మారుతి, చంద్రయ్య, మాణిక్, వెంకట్, సతీశ్, పాండు, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

రాములు (ఫైల్)

చిన్నశంకరంపేట, జనవరి 29: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ వ్యక్తి మృతి చెందాడని చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ బుధవారం తెలిపారు. మండలంలోని సంగాయపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి ఆటో ఎలక్ట్రానిక్ స్కూటీ ఢీకొన్న ఘటనలో గజగట్లపల్లికి చెందిన ముండ్రాతి చిన్నరాములు (55) తీవ్రంగా గాయపడ్డాడు. రాములు చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం అర్ధ రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్ప, కూతురు బాలమణి ఉన్నారు. మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాయంపేట: మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట, జనవరి 29: అనారోగ్యంతో వారం రోజుల క్రితం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రంగాగౌడ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం రాత్రి ప్రగతి ధర్మారంలోని మృతుడి ఇంటికి వెళ్లి బాధిత కుటుబాన్ని పరామర్శించారు. మృతుడు రంగాగౌడ్ బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు చేశాడని, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, జనవరి 29: చెన్నాయపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శివుడు తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట పార్టీ మండలాధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, నాయకులు రమేశ్, స్వామియాదవ్, సత్యనారాయణ, రమేశ్, వెంకటేశం, మల్లేశం, భూమయ్య, నాగరాజు ఉన్నారు.

సకురా సైన్స్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్ విజయవంతం



ప్రోగ్రామ్‌ని విజయవంతంగా పూర్తి చేసిన ఎస్‌వీఈఎస్ బృందం

నర్సాపూర్, జనవరి 29: నర్సాపూర్‌లోని విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ మెకానికల్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ స్పాన్సర్ చేసిన సకురా సైన్స్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రోగ్రామ్ ఈనెల 19 నుంచి 25 వరకు జపాన్‌లోని కుమమోటో యూనివర్సిటీలో జరిగింది. ఆ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ షుయిచీ టోరీ మార్గదర్శకత్వంలో ఏడుగురు విద్యార్థులు, అధ్యాపకుడి బృందం వ్యర్థాలను శక్తిగా మార్పిడి చేసే సాంకేతికతలపై పరిశోధన, శిక్షణలో పాల్గొన్నారు. కుమమోటో సిటీలో మురుగు నీటి శుద్ధి, ఘన వ్యర్థాలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్పిడి, వ్యర్థాలను విద్యుత్ ఉత్పత్తిగా మార్పిడి చేసే సౌకర్యాలను అధ్యయనం చేసినట్లు ప్రిన్సిపాల్ సంజయ్ దూబే తెలిపారు. ప్రోగ్రామ్‌ని విజయవంతంగా పూర్తి చేసినందుకు బృందాన్ని, కుమమోటో యూనివర్సిటీని ఎస్‌వీఈఎస్ చైర్మన్ విష్ణురాజు అభినందించారు. వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ ఆదిత్య విస్సం, రీసెర్స్ డీన్ డాక్టర్ రాజు ఏర్లా, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ రాధిక, వరుణ్ అభినందించారు.

దివ్యాంగులకు ఉపకరణాలు అందజేత

దివ్యాంగుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ రాహుల్ రాజ్, డీడబ్ల్యూవో హైమావతి

మెదక్‌రూరల్, జనవరి 29: దివ్యాంగుల కోసం తాను ఉన్నానని శిబిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్యశాఖల సమన్వయంతో టీఎస్జీ భవనంలో దివ్యాంగులకు సహాయక పరికరాలు, ఉపకారణాల శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. వైకల్యానికి అనుగుణంగా వివిధ పరికరాలు పంపిణీకి ముందుకొచ్చిన అలీమ్ కో స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడరు. దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని నేనున్నానంటూ భరోసా కల్పించారు. శిబిరంలో దివ్యాంగుల నుంచి 110 దరఖాస్తులు వచ్చినట్లు డీడబ్ల్యూవో హైమావతి తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాసరావు, అలీమ్ కో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రసన్నకుమార్, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పని తీరు కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పంచాయతీ అభివృద్ధిలో కార్యదర్శుల పని తీరు కీలకమని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని డివిజనల్, మండలస్థాయి పంచాయతీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో రోజూ నిర్వహించే శానిటేషన్, హౌజ్ ట్యాక్స్ కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్, సెల్ టవర్ లైసెన్స్, ఇంటి అనుమతులు, మల్టీ పర్పస్ వర్కర్స్, సాలరీలు, సంబంధిత అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శుల పనితీరు హర్షణీయమన్నారు. సంక్షేమ పథకాల ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో వందశాతం పురోగతి సాధించాలన్నారు. సమయానికి కార్యాలయానికి హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్, డీపీవో యాదయ్య, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి సురేశ్, డీఎల్‌పీవో నర్సాపూర్ సాయిబాబా, తూప్రాన్ యాదయ్య, అన్ని మండలాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

సైబర్ మోసానికి గురైన మహిళ

రామాయంపేట, జనవరి 29: సైబర్ మోసానికి గురైన మహిళ తన ఖాతాలోంచి రూ.50 వేలు పోగొట్టుకున్న ఉదంతం రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై.బాలరాజు తెలిపిన వివరాలు.. మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన సుగుణ తన కూతురి పెండ్లికి వచ్చిన కల్యాణలక్ష్మి రూ.లక్ష చెక్కును రామాయంపేటలోని యూనియన్ బ్యాంకులో అక్టోబర్ మూడో తేదీన జమ చేసింది. మంగళవారం తనకు వచ్చిన మెస్సెజ్‌తో యూనియన్ బ్యాంకుకు వచ్చి తన ఖాతాలో డబ్బును చేక్‌చేసుకున్నది. దీంతో తన ఖాతాలో రూ.50వేలు లేవు. ఇది గమనించిన సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఫోన్‌కు ఓ మెస్సేజ్‌లో ఓటీపీ వచ్చిందని, అదేందో అని చూడడంతోనే అందులో నుంచి రూ.50 వేలు పోయాయని తెలిపింది. దీంతో బుధవారం రామాయంపేట పోలీస్ స్టేషన్‌కు తన కుమారుడు కిరణ్‌కుమార్‌తో కలిసి వచ్చి ఫిర్యాదు చేశారు.కేసు మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు

కళాశాలలో ప్రచారం చేస్తున్న డిగ్రీ కళాశాల సిబ్బంది

టేక్మాల్, జనవరి 29: జిల్లాలోని విశ్రాంత ఉద్యోగులకు ఆ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి తంపులూరి శంకర్‌రావు తెలిపారు. గురువారం ఉదయం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో మెడివిజన్ దవాఖాన వారు ఈ పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

బాలికలకు పోటీ పరీక్ష నిర్వహిస్తున్న తపాలా అధికారులు

నర్సాపూర్, జనవరి 29: ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందిస్తారని ప్రిన్సిపాల్ పి.దామోదర్ తెలిపారు. బుధవారం నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక బృందం సందర్శించి, ప్రవేశాలకు ప్రచారం చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా జరిగే ప్రవేశ ప్రక్రియలో విద్యార్థులు తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని కోరారు. అధ్యాపకుడు సురేశ్‌కుమార్ ఉన్నారు.

బాలికలకు వ్యాస రచన పరీక్ష

వెల్దుర్తి, జనవరి 29: తపాలా శాఖ ఆధ్వర్యంలో బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, నగదు బహుమతులు అందించినట్లు మెదక్ సౌత్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కులకర్ణి అన్నారు. బుధవారం వెల్దుర్తి కేజీబీవీలో బాలికలకు డిజిటల్ వయసులో చేతిరాత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ కులకర్ణి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 18 ఏండ్లలోపు బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి జాతీయ స్థాయిలో మొదటి నలుగురికి రూ.50 వేలు, రెండో స్థానంలో నలుగురికి రూ.25 వేలు, మూడో స్థానంలో నలుగురికి రూ.10 వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ మజర్, మేల్ ఓవర్సీస్ కృష్ణ, కేజీబీవీ ఎస్‌వో ఫాతిమా పాల్గొన్నారు.

వరిపై మొగి పురుగు ప్రభావం

మొగి పురుగు సోకిన వరి పొలం

చిలిపిచెడ్, జనవరి 29: మండలంలోని చండూర్ గ్రామానికి చెందిన రైతు వంకం జనార్దన్ మూడెకరాల్లో వరి వేశాడు. భారీగా మొగి పురుగు సోకడంతో ఎన్నిసార్లు పురుగు మందులు చల్లినా లాభంలేకుండా పోయింది. దీంతో ఏమీ తోచక ట్రాక్టర్‌తో దున్నేసినట్లు బాధిత రైతు తెలిపాడు. వ్యవసాయాధికారులు చెప్పినట్లు మందులు చల్లినా, పిచికారీ చేసినా ఫలితంలేకుండా పోయిందని వాపోయాడు. వ్యవసాయాధికారులు గ్రామాల్లో తిరిగి పొలాల్లో వస్తున్న మొగి పురుగుపై రైతులకు అవగాహన కల్పించాలని కోరాడు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

రామాయంపేట, జనవరి 29: ఉపాధి హామీ అవినీతిపై అధికారులు సమగ్ర విచారణ చేప ట్టి బాధ్యులపై కఠిన చర్య లు చేపట్టాలని గ్రామ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఉపాధి హామీపై తూతూ మంత్రంగా రికార్డులు చూశారని, ఉపాధి హామీలో డబ్బుల మాయాజాలం చెప్పరాకుండా, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనుల్లో ఊర్లో లేని వారికి హాజరు వేసి గుట్టుచప్పుడు గాకుండా బిల్లులు తీసుకున్నారని, ఇదేంటని అడిగితే బెదిరింపులకు గురిచేస్తున్నారని యువజన సంఘాలు ఆరోపించాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★I, ATLA NARSIMHA REDDY, S/o. Atla Janardhan Reddy, Aged 59 yrs., Address: H.No. 1-5-1055/120/301, Flat No. 301, RA Homes, HMT Officers Colony, Old Alwal, Sec-bad-10. Lost My Original Passport bearing No: K261429, while travelling Begumpet Village, Raipole Mandal, Siddipet Dist. to Hyderabad. If anyone found, pl. Call: 6281919356.

NT-329013

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైభవంగా మాఘ అమావాస్య పూజలు

చిలిపిచెడ్: మంజీరా నదిలో స్నానాలు చేస్తున్న భక్తులు

పాపన్నపేట: ఏడుపాయల్లో మంజీరాలో భక్తుల స్నానాలు

పెద్దశంకరంపేట: కొప్పోల్‌లో స్నానాలు చేస్తున్న భక్తులు

- ఏడుపాయల్లో లక్షలాది భక్తుల పుణ్యస్నానాలు
- భక్తులతో కిటకిటలాడిన కొప్పోల్ దేవాలయం
- చాముండేశ్వరీ ఆలయం వద్ద భారీగా భక్తులు

పెద్దశంకరంపేట/ పాపన్నపేట/చిలిపిచెడ్/మెదక్‌రూరల్, జనవరి29: మౌని అమావాస్యను పురస్కరించుకుని పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలోని మంజీరా నది పాయల్లో, దక్షిణకాశీగా పేరుగాంచిన పెద్దశంకరంపేట మండలంలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయంలోని కోనేరులో, చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో ఉన్న చాముండేశ్వరీ ఆలయానికి, మెదక్ మండలంలోని గరుడ గంగా మంజీరా పుష్కరఘాట్‌లో బుధవారం వేలాది మందిభక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. వనదుర్గామాతను అద